విజయం
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం
జిల్లా అనుబంధం



# రగులుతున్న పోడు పోరు..!

- బుడ్డగూడెం గ్రామంలో మరోసారి పోడు రైతులు ఆందోళన...
- భారీగా మోహరించిన అటవీశాఖ అధికారులు...
- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమలు?

**మణుగూరు/ బూర్గంపహాడ్, నవంబర్ 05 (విజయం న్యూస్):** పోడు భూముల సమస్య జిల్లాలో రాను రాను పరిస్థితి జటిలమవుతుంది. గిరిజనుల హక్కులను కాలరాస్తూ ప్రభుత్వం హరితహారం పేరుతో మొక్కలు నాటి వారి సమస్యలను మరింత తీవ్రతరం చేసింది. తెలంగాణ రాష్ట్రం సాధించక ముందు పోడు భూములకు పట్టాలిస్తామని హామీ ఇచ్చి ముఖ్యమంత్రి కేసీఆర్ మాట తప్పడమే కాకుండా సాగు చేసుకునేందుకు అడవిలోకి వచ్చిన అడవి బిడ్డలపై పోలీసుల లాఠీలు ప్రయోగించి జైలుకు తరలించి గిరిజన మనసుల్లో పలుచన అయిపోయారని మేధావులుఅంటున్నారు. ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్నా మా భూములజోలికి రావద్దని రైతులు మొరపెట్టుకుంటున్నారు. గిరిజన భూములలో హరితహారం పేరిట గత రెండు మూడు సంవత్సరాల కాలం నుంచి అధికారులు మొక్కలు పెంపకంచేపట్టారు. భూమి హక్కు పత్రాలు ఉన్న భూములను వదిలేసి మిగిలిన ప్రాంతాలలో మొక్కలు నాటుతామని, ఇందుకు గిరిజనుల సహకరించాలనే చెబుతూనే భూమి ఆకు పత్రాలు ఉన్న భూములలో సైతం మొక్కలు నాటడంతో ఫారెస్ట్ అధికారులు భూములు లాక్కోవడం ఆగకపోవడంతో రోజు ఏదో ఒక చోట ఆదివాసి బిడ్డలకు, ఫారెస్ట్ అధికారులకు మధ్య పరస్పర వాగ్ వివాదాలు, కొట్లాటలు జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం ఆదేశాలు అమలు చేసేందుకు అధికారులు ఒకవైపు ప్రయత్నిస్తుండగా, మరోవైపు భూమి హక్కు పత్రాలు ఉన్న భూములు కాపాడుకునేందుకు గిరిజనుల సైతం వెనకడుగు వేయడం లేదు.

బూర్గంపహాడ్ మండల పరిధిలోని సొంపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని బుడ్డగుడెం గ్రామంలో గత నేల 31వ తేది నాడు అటవీశాఖ అధికారులకు,పోడు రైతులకు మధ్య జరిగిన పోడురగడ తెలిసిందే. శనివారం మరోసారి పోడు రైతులు తమకు పట్టాలు మంజూరు చేయాలని ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో అటవీ శాఖ అధికారులు ఒక్కసారిగా భారీ మొత్తంలో అక్కడికి చేరుకొని బుడ్డగూడెం గ్రామంలో గల పోడు భూముల వద్ద కు చేరుకున్నారు. భూములు లాక్కొని ఇతరులకు ఇచ్చారని పోడు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫారెస్ట్ అధికారులకు రైతులకు మధ్య ఉద్రిక్తవాతావరణం చోటుచేసుకుంది. ఫారెస్ట్ అధికారులకు రైతులకు మధ్య ఇటువంటి ఉద్రిక్త వాతావరణం తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా. జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆదేశాల మేరకు సోంపల్లి పంచాయతీ బీట్ పరిధిలో 144 సెక్షన్ అమలు అయ్యేలా తాసిల్దార్ భగవాన్ రెడ్డిని జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆదేశించారు. పాల్వంచ సీఐ నాగరాజు ఎస్సై సంతోష్ రమణారెడ్డిలు పర్యవేక్షిస్తున్నారు.

**భూమి హక్కు పత్రాలు ఇస్తామంటూనే లాక్కుంటున్న ప్రభుత్వం..!**

ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వ గిరిజనులకు పోడు భూములకు హక్కు పత్రాలు కల్పిస్తామని చెబుతూ అందుకు తగినట్టు గానే ఎఫ్ ఆర్ సి కమిటీలు వేసి గిరిజనుల నుంచి దరఖాస్తులు స్వీకరించి నెలలో గడుస్తున్న కాలయాపన చేస్తూ మరొకవైపు గిరిజన భూములను దొడ్డి దారిన లాక్కుంటున్నారనే ప్రతిపక్షాల నుంచి వాదనలు గట్టిగా వినిపిస్తున్నాయి.

## పోడు భూముల సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతాం..

పోడు భూముల సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యేకు రేగా కాంతారావుకి రానున్న ఎన్నికల్లో మా గిరిజనులు అందరూ తగిన బుద్ధి చెబుతామని రెండవసారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం, గిరిజనులకు పోడు భూములకు పట్టాలిస్తామని ప్రగల్భాలు పలికిన కెసిఆర్ ప్రభుత్వం.. ఇప్పుడు ఆ హామీలు ఎటుపోయాయని కెసిఆర్ తాగుబోతు మాటలు.. ఇక నమ్మే పరిస్థితిలో లేమని కేసీఆర్ మాటలు నీటి మీద రాతలు లాగా ఉన్నాయని ఇక కెసిఆర్ ప్రభుత్వాన్ని ఎవరూ కూడా నమ్మే పరిస్థితిలో లేరని తుడుం దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి అల్లేంకోటి ధ్వజమెత్తారు.



గిరిజనులు, గిరిజన సంఘాలు అంతా ఏకమై ఒక తాటిపై నడవాలని రానున్న ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి గద్దె దింపేందుకు గిరిజనులందరూ ఏకతాటిపై నడవాలని నడుం బిగించాలని ఆయన అన్నారు.

– తుడుం దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి అల్లేం కోటి



## రాహుల్ గాంధీతో మునుగోడు లీడర్లతో మద్ది

**(ఖమ్మం-విజయంన్యూస్):** జోగిపేట – ఆందోల్ లో రాహుల్ గాంధీ జోడో యాత్రలో భాగంగా మునుగోడు ఎన్నికలలో పనిచేసిన, ముఖ్యమైన నాయకులతో రాహుల్ గాంధీ శనివారం మీట్ అయ్యారు. మునుగోడులో పరిస్థితిని ఆరా తీశారు. పోలింగ్ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫోటో సెషన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంల టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి, సీఎల్పీ నాయకులు బట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, వేం నరేందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి, డాక్టర్ మద్ది శ్రీనివాస్ రెడ్డి, కేశ వేణు, రియాజ్, శ్రీరంగం సత్యం, శేఖర్ గౌడ్, బాలు నాయక్, రాంసింగ్ నాయక్, భవాని రెడ్డి తదితరులు..

## మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో మెడికల్ క్యాంప్

**(కూసుమంచి-విజయంన్యూస్):** సీపీఎం పార్టీ టూ టౌన్ కమిటీ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మెడికల్ క్యాంపు జిల్లా వ్యాప్తంగా పేదలకు, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా అందుబాటులో వుందని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ప్రతి నెలా మొదటి శనివారం నిర్వహిస్తున్న బిపి, షుగర్, కంటి,చెవి ముక్కు, గొంతు తదితర అనారోగ్య సమస్యలపై ఉచిత మెడికల్ క్యాంపు మంచికంటి హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా వందలాది మంది పేషెంట్ లకు డాక్టర్లు పరిక్షలు చేసి ఉచితంగా నెలకు సరిపడా మందులు అందజేశారు ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ



ప్రజలందరికీ ఆరోగ్యానికి ఉపయోగపడే విధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నీ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు . పేదలు, మధ్య తరగతి ప్రజలు హాస్పిటల్లో ఫీజులు కట్టలేక ఆస్తులు అమ్ముకుంటున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. వైద్యం, విద్యా రంగానికి ప్రభుత్వం తగిన నిధులు మంజూరు చేయడం లేదు అని విమర్శించారు. అనంతపురం పేషెంట్ లకు షుగర్, బిపి చెక్ చేసి నెలకు సరిపడా మందులు డాక్టర్లు ఇచ్చారు. డాక్టర్ సి భారవి, డాక్టర్ రావిళ్ళ రంజిత్, డాక్టర్ కొల్లి ఆనుదీప్, డాక్టర్ పి సుబ్బారావు, డాక్టర్ జెట్ల రంగారావు రోగాలను పరిక్షించారు. తిరిగి వచ్చే నెల మెదటి శనివారం డిసెంబర్ 3న మెడికల్ క్యాంపు వుంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, వై శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్,శివనారయణ, పి ఝాన్సీ, అఫ్జల్, భద్రం , వాసిరెడ్డి వీరభద్రం , కె వెంకన్న నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

## మిరపలో ఎండు తెగులుకు నివారణ చర్యలు చేపట్టాలి

**(కూసుమంచి-విజయంన్యూస్):** కూసుమంచి మండలంలోని కూసుమంచి గ్రామంలో మిరప తోటలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు .ఈ సందర్భంగా మిరపలో నల్ల తామర పురుగుల ఉధృతి,



ఎండు తెగులు వ్యాప్తి అధికంగా గమనించడం జరిగింది.ఎండు తెగులు నివారణకు తెగులు సోకిన మొక్క నుండి ఆరోగ్యంగా ఉన్న మొక్కలకు నీరు పారకుండా అడ్డుకట్టలు వేసుకోవాలని, తెగులు సోకిన మొక్కలు వేర్లు తడిచేల లీటర్ నీటికి మూడు గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా ఒక గ్రాము కార్బెండజంకు ఒక గ్రాము ప్లాంటమైసిన్ లేదా స్ట్రెప్టోమైసిన్ కలిపి పిచికారి చేయడం వల్ల ఈ తెగులును నివారించడంతోపాటు ఇతర మొక్కలకు సోకకుండా కాపాడవచ్చు అని సూచించారు. నల్ల తామర పురుగుల నివారణకు ఎకరానికి 20 నుండి 30 నీలిరంగు జిగురు పట్టాలను ఏర్పాటు చేసుకోవాలి. లీటరు నీటికి సయంట్రనిలిప్రోల్ 1.2 గ్రాములు లేదా ఎసిటామిప్రీడ్ 0.2 గ్రాములు లేదా ఫిప్రోనిల్ 0.2 గ్రాములు, బవేరియ బస్సియాన లేదా లేకానిసిలియం లేకాని లీటర్ నీటికి ఐదు గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రియాంక మరియు రైతులు పాల్గొన్నారు.

## అసంఘటీత రంగం కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం

- ఐఎన్టీయుసీ జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు

**(ఖమ్మ-విజయంన్యూస్):** అసంఘటీత రంగం కార్మికుల సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం పనిచేయాలని, వారి సంబంధించిన పథకాలను వారికి చేరే విధంగా పోరాటం చేయాలని ఐఎన్టీయుసీ జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు



సూచించారు. శనివారం ఖమ్మం నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఐఎన్ టీయుసీ ముఖ్యకార్యకర్తల సమావేశం నగర అధ్యక్షులు నరాలనరేష్ మోహన్ నాయుడు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షులు కొత్తసీతారాములు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరిండమే లక్ష్యంగా మనమంతా పనిచేయాలని కోరారు. ,అసంఘాటీత రంగం కార్మికుల సమస్యల ను గుర్తించి పరిష్కారం కోసం పనిచేయాలని, వారికి సంభందించిన పథకాల ను వారికి చేరేవిధంగా, పోరాడాలని సూచించిన్నారు. ఈ సమావేశంలో నగర ఐఎన్టీయుసీ నాయకులు సంపేట శ్రీనివాస్, విప్లవ్ కుమార్, సూర్యనారాయణ, గాడిరి బాబు, ఏ కే రావు, వేణు, ఫిరంగి నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు

## రైస్ మిల్లర్లు యంత్ర సామాగ్రిని అప్ గ్రేడ్ చేసుకోవాలి

- మిల్లర్లకు సూచించిన అదనపు కలెక్టర్ మధుసూదన్

**ఖమ్మం, నవంబర్ 5(విజయంన్యూస్):** జిల్లాలోని రైస్ మిల్లర్లు తమ మిల్లుల్లో యంత్ర సామాగ్రిని అప్ గ్రేడ్ చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో అధికారులు, మిల్లర్లతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం సూచించిన విధంగా రైస్ మిల్లర్లు తమ మిల్లులను అప్ గ్రేడ్ చేసుకోవాలన్నారు. జిల్లాలో 57 రైస్ మిల్లులు ఉన్నట్లు ఆయన



అన్నారు. మిల్లులను సార్టెక్స్, బ్లెండింగ్ మిషన్లతో అప్ గ్రేడ్ అవ్వాలన్నారు. ఇప్పటికి 10 మిల్లులు అప్ గ్రేడ్ అయ్యాయని, మిగతా 47 మిల్లులు త్వరితగతిన అప్ గ్రేడ్ చెందాలన్నారు. నిర్దేశిత సిఎంఆర్ డెలివరీని పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ధాన్య సేకరణ కు డీసీఎంఎస్ ద్వారా 24, ఐకెపి ద్వారా 48, పిఏసీఎస్ ద్వారా 144, ఏఎంసి ద్వారా 4 మొత్తం 220 కేంద్రాలు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ధాన్య సేకరణ కమిటీతో అన్ని స్థాయిల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, జిల్లా సహకార అధికారి విజయకుమారి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, డిటి





## పోలీస్ కానిస్టేబుల్/ఎస్సై ప్రిలిమ్స్ క్వాలిపై అయిన అభ్యర్థులకు శుభాకాంక్షలు

- ప్రత్యేక గ్రౌండ్ ను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కందాళ
- కచ్చితంగా ఉద్యోగం సాధించాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే

**కూసుమంచి, నవంబర్ 5(విజయంన్యూస్):** బాగా కష్టపడి మన నియోజకవర్గ యువత ఎక్కువ మంది పోలీస్ కానిస్టేబుల్/ఎసై ఉద్యోగాలను సంపాదించాలని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కోరారు. కూసుమంచి మండల కేంద్రంలోని కరెంట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న స్థలం నందు ఇటీవల పాలేరు నియోజకవర్గంలో, కందాళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుల్/ఎస్సై ప్రిలిమ్స్ క్వాలిపై అయిన అభ్యర్థుల కోరిక మేరకు కందాళ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుల్/ఎస్సై ఈవెంట్స్ ప్రాక్టీస్ కొరకు ఏర్పాటు చేసిన క్రీడా మైదానాన్ని పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి పరిశీలించారు. ఆయన సమక్షంలో శనివారం కూసుమంచి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ నాగేశ్వరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపికైన అభ్యర్థులతో ఎమ్మెల్యే కందాళ మాట్లాడారు. గ్రౌండ్ సరిపోతుందా..? అని అడిగారు. కచ్చితంగా అందరు ఉద్యోగాలు సాధించే విధంగా సాధన చేయాలని, ఉదయం, సాయంత్రం కష్టపడి సాధన చేయాలని సూచించారు. సాధన ప్రాక్టీస్ కోసం ప్రత్యేకంగా శిక్షకులను ఏర్పాటు చేశామని తెలిపారు. అందరు తప్పకుండా శిక్షణకు హాజరు కావాలని కోరారు. అందరికి అభినందనలు, శుభాకాంక్షలు, బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు. అలాగే గ్రౌండ్ పరిస్థితులపై కూసుమంచి సీఐ సతీష్ తో మాట్లాడారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చూడాలని, ప్రతి రోజు పోలీస్ స్టేషన్ నుంచి ఒకరు వచ్చి అభ్యర్థులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్, రైతు బంధు కమిటీ అధ్యక్షుడు బానోతు రాంకుమార్, ఆత్మకమిటీ చైర్మన్ రామసహాయం బాలక్రిష్ణారెడ్డి, సర్పంచ్ లు కాసాని సైదులు, బానోతు నాగేశ్వరరావు, టీఆర్ఎస్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వేముల వీరయ్య, ఆసీఫ్ పాషా తదితరులు హాజరైయ్యారు.

**పలు కుటుంబాలను పరామర్శించిన పాలేరు ఎమ్మెల్యే కందాళ**

కూసుమంచి మండలంలో ఇటీవలే పలు కారణాల రిత్యా చనిపోయిన వారి కుటుంబాలను పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పరామర్శించారు. కేశ్వాపురం పంచాయతీ సర్పంచ్ తాళ్లూరి వెంకటేశ్వర్లు



ఇటీవలే చనిపోగా ఆయన నివాసానికి వచ్చిన ఎమ్మెల్యే కందాళ వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన కుమారుడు టీఆర్ఎస్ పార్టీ నాయకుడు తాళ్లూరి స్రుజన్ కుమార్ ను పరామర్శించారు. అలాగే జీళ్ళచెరువు గ్రామ శాఖ అధ్యక్షులు గోపె మల్లేశం సోదరుడు గోపె లక్ష్మయ్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని,వారి స్వగృహంలో లక్ష్మయ్య చిత్రపటానికి పూలువేసి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## పేదలకు నామ ఆర్థిక చేయూత

అర్హులైన పేదలందరికీ సీఎంఆర్ఎఫ్

ఎంపీ నామ చొరవతో 9 మందికి మంజూరైన రూ. 3,22,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కనకమేడల

**ఖమ్మం, నవంబర్ 5(విజయం న్యూస్):** టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ, అవిరళ కృషి ఫలితంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పేదలకు పెద్ద ఎత్తున సీఎంఆర్ఎఫ్ సాయం అందుతుందని ఎంపీ నామ క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి కనకమేడల సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేషన్, ఖమ్మం రూరల్, చింతకాని, ముదిగొండ, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, కొణిజర్ల, సింగరేణి మండలాలకు చెందిన 9 మంది లబ్ధిదారులకు రూ.3,22,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కనకమేడల ఆయా మండలాల నాయకులతో కలసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కనకమేడల మాట్లాడుతూ పేద ప్రజలకు ఖరీదైన వైద్యం భారం కాకూడదని ఎంపీ నామ సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ పేద ప్రజలను ఆదుకుంటున్నారని అన్నారు. అనారోగ్యంతో అస్పత్రుల్లో చేరి చికిత్స చేయించుకుని, ఆర్థిక సాయం కోసం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలకు సత్వరమే ఆర్థిక సాయం అందేలా కృషి చేస్తున్నారని అన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి



ఒక్కరికి సకాలంలో సాయం అందిస్తూ నామ పేదల మన్ననలు అందుకుంటున్నారని అన్నారు. ఈ పథకం పేదలకు ఎంతో ఆసరాగా ఉంటుందన్నారు. సీఎంఆర్ఎఫ్ పథకం పేద, బడుగు , బలహీన వర్గాలకు నూతన జవసత్వాలు అందిస్తుందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాతనే అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అందుతున్నాయని కనకమేడల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, కొణిజర్ల మండలం తనికెళ్ల ఎంపిటిసి గుండ్ల కోటేశ్వరరావు, ఎర్రుపాలెం మండల రైతు బంధు సమన్వయ సమితి కన్వీనర్ వేమిరెడ్డి రాఘవరెడ్డి, పార్టీ బోనకల్ మండల నాయకులు తన్నీరు రవి కుమార్, తమ్మారపు బ్రహ్మయ్య, లబ్ధిదారులు వి. రామకృష్ణ, తోళ్ల దుర్గా భవాని, ఎం.సంధ్య, షేక్ సలీం, ఆర్.నవీన్, ఆరికోట్ల విజయకుమార్, ఎన్.డి. జహిరాబి, బండి విజయకుమారి, బాణోత్ పద్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎంపీ నామకు కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధిలో ఒక్కగ్రామాన్ని కూడా వదలలేదు

- రఘునాథపాలెం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పువ్వాడ

**ఖమ్మంప్రతినిధి, నవంబర్ 5(విజయంన్యూస్):** ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలోని ప్రతి గ్రామాన్ని శోధించి మరి అభివృద్ధి చేసుకున్నామని, అరకొరగా మిగిలిఉన్న అభివృద్ధి కూడా చేసుకుందామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. రఘునాథపాలెం మండలం వి.వి.పాలెం గ్రామంలో రూ.53లక్షలతో పలు అభివృద్ధి పనులను (13పనులు)రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. ఆనంతరం గ్రామంలో నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్ ఆర్డర్స్ కాపీలు, గుర్తింపు కార్డ్స్ ను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లడుతూ..ఎన్నడు లేని విధంగా రఘునాథపాలెం మండలంలోని ప్రతి గ్రామంలో వెతికి వెతికి మరీ సీసీ రోడ్లు వేశామని అన్నారు. ప్రజా అవసరాలకోసం నిధులు ఖర్చు చేయడంలో వెనుకాడమని స్పష్టం చేశారు.ఒకప్పుడు వివి పాలెం గ్రామం ఎలా ఉంది.. నేడు సమీకృత భవనం అయిన కలెక్టరేట్ వచ్చినాక ఎలా ఉందో ప్రజలు గమనించాలన్నారు. దాదాపు ఖమ్మం నగరం వివి పాలెం కలిసిపోయాయని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం వచ్చాక అత్యధిక నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, గ్రామాల అభివృద్ధి కోసం సింహ భాగంలో రఘునాథపాలెం మండలంకే కేటాయించామని వివరించారు. మన గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసికట్టుగా ఉండి సమస్యలపై పని చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణలో ఆసరా పింఛన్లు ఇస్తున్నట్టు తెలిపారు. ఒక్క తెలంగాణలో మాత్రమే సీఎం కేసీఆర్ హయాంలో పింఛన్ లబ్ధిదారులకు ప్రతినెలా రూ.2,016 చొప్పున అందజేస్తున్నట్టు చెప్పారు. పెన్షన్ల పంపిణీలో మనమే నెంబర్ వన్ అని, అందరికి సంక్షేమం అందాలని ముఖ్యమంత్రి కేసీఆర్ తాపత్రయం అని అన్నారు. వయసు 65 నుండి 57కు కుదించి మరింత మందికి ఆసరా గా నిలిచారని, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు తదితర



వర్గాల వారికి పెన్షన్లను అందిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ తన పెద్ద మనసు చాటుకున్నారని అన్నారు.జిల్లాలో ఇప్పటికే 1.50 లక్షల మందికి వివిధ రకాల ఆసరా పెన్షన్లు అందుతుండగా, కొత్తగా 49 వేల మందికి పెన్షన్ల జాబితాలో చోటు కల్పించడం గర్వకారణమన్నారు. పెన్షన్లు పంపిణీ చేయడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా ఉందని, తెలంగాణ తరహాలో దేశంలోని మరే ఇతర రాష్ట్రాల్లో పెన్షన్ల పంపిణీ జరగడం లేదని మంత్రి పువ్వాడ స్పష్టం చేశారు.గతంలో పెన్షన్ అంటే ప్రభుత్వ ఉద్యోగాలు చేసి పదవి విరమణ పొందిన వారికి ఇవ్వడం మనకి తెలుసని, తెదేపా హాయంలో రూ.70 ఇవ్వగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రూ.200 ఇచ్చారని అది కూడా సకాలంలో ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద మనసుతో ప్రకటించడంతో పాటు నిర్విరామంగా కొనసాగించడం వారికే సాధ్యమైందన్నారు. తద్వారా నేడు సమాజంలో వృద్దులకు, వికలాంగులకు పెన్షన్ల ద్వారా గౌరవ, మర్యాదలు కల్పించబడ్డాయని అన్నారు. వయసు పైబడిన వారు చివరి దశలో ఇతరులపై ఆధారపడకుండా గౌరవప్రదమైన జీవనం గడిపేందుకు 57 సంవత్సరాలు నిండిన వారికి కూడా పెన్షన్లు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. దేశంలోనే మరెక్కడా లేనివిధంగా బీడీ కార్మి కులకు తెలంగాణ రాష్ట్రంలో పెన్షన్లు అందిస్తున్నారని పేర్కొన్నారు.సీఎం కెసిఆర్ నేతృత్వంలో దేశంలో ఎక్కడాలేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు అవుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. నీటి తీరువా లేకుండా ఉచితంగా సాగునీరు, ఉచితంగా వ్యవసాయానికి 24 గంటల కరంటు ఇస్తున్నది ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఇస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పూనకొల్లు నీరజ, జడ్పీటీసీ గౌరి, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయ చైతన్య సదస్సు

◆ ప్రాథమిక హక్కులను పొందే సూచనలను తెలియచేసిన న్యాయమూర్తి ఎస్.కె అమీ షా షరీనా

**కల్లూరు నవంబర్ 05(విజయం న్యూస్):** కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలోన్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సత్తుపల్లి జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ ఎస్.కె అమీషా సరీనా పాల్గొని కళాశాల విద్యార్థిని,విద్యార్థులను ఉద్దేశించి పలు న్యాయసూచనలు తెలిపారు. ప్రత్యేకించి బాలికలకు ఉన్నటువంటి ప్రత్యేకమైనచట్టాల గురించి అవగాహన కల్పించారు.ఫోక్సో చట్టం గురించి వివరించారు.విద్యార్థినిలు సెల్ ఫోన్లు,సోషల్ మీడియా,సైబర్ నేరాలు పట్ల జాగ్రత్తగా వహించాలని వివరించారు. ఎటువంటి న్యాయమైన సమస్యలు ఎదురై నప్పటికీ పేదవారు ప్రత్యేకంగా వకీల్ ను పెట్టుకొని సమస్యలను చెప్పుకోలేని సంద ర్భంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ని ఏర్పాటు చేసు కోవచ్చు అని తెలిపారు.అనంతరం మెజిస్ట్రే ట్ ను ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు.కార్యక్ర మంలో కల్లూరు ఎస్సై.కొండలరావు, సీనియర్ న్యాయవాదులు పెద్దబోయిన రామనరసిం హారావు, కళాశాల అధ్యాప కులు అలీ,దార ప్రమీల,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## యాదవ,కురుమ మహాసభ విజయవంతం

◆ వేలాదిగా తరలివచ్చిన యువత.దమ్మున్న వీరులం,ధర్మానికి దాసులం అంటూ మార్మోగిన యాదవ నినాదం

**కల్లూరు నవంబర్ 05 (విజయం -న్యూస్):** కల్లూరు,తల్లాడ,వి.ఎం.బంజర మూడు మండలాల యాదవ,కురుమ సంఘాల ఆధ్వర్యంలో శనివారం మహాసభను కల్లురు లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా డిసిజిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్,గొర్రెల ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.వారు మాట్లాడుతూ..దేశవ్యా ప్తంగా యాదవులు ఎక్కువ శాతం కలిగి ఉన్నారని,ముఖ్యమంత్రి పదవులు,క్రికెట్ జట్టులో సెలెక్ట్ అయిన యాదవులు కూడా ఉన్నారని,కాబట్టి యాదవులంతా వారిని ఆదర్శంగా తీసుకుని ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని,క్రమశిక్షణ ఉంటే



ఎటువంటి అత్యున్నత పదవులనైన అధిరోహించ వచ్చు ని అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ఏరాష్ట్రం లోని లేని గొప్ప పథకాలు తెలంగాణలో ప్రవేశపెట్టారని,అందులో భాగంగా యాదవు లను ఆదుకునే ఉద్దేశంతో గొర్రెల పంపిణీ చేశారని గతంలో మాదిరిగా కాకుండా సత్తు పల్లి నియోజకవర్గంలో నగదు బదిలీ పద్ధతి ని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని తెలిపా రు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు7 లక్షల మంది లబ్ధిదారులు ఉన్నారని,సత్తుపల్లి నియోజకవ ర్గంలో ఒక యూనిట్ కు 1,25,000 ఉండగా, దానిని 1,75,000 కి పెంచడం జరిగిందని, మొదటి విడత మూడు వేల మంది లబ్ధిదా రులకు గొర్రెల పంపిణీ చేయగా,ఇంకా రెండవ విడతలో 4000 మందికి లబ్ధి చేకూర నుంద ని అన్నారు.మన ప్రభుత్వం ఆర్థికంగా వెన కబడిన,చిరు వ్యాపారులను,రైతులను ఆదు కునే ఉద్దేశంతో రకరకాల రుణాలను మంజూ రు చేయడం జరుగుతుంది వీటిని పొందాల నుకునేవారు అర్హత కలిగిన సర్టిఫికెట్లతో రుణాలు పొంది,వ్యాపారాలు అభివృద్ధి చేసుకొని సబ్సిడీనీ పోను మిగతావి చెల్లిం చినట్లయితే అభివృద్ధి చెందే అవకాశం ఉంది అని డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం అన్నారు. డైరీ ఫార్మ,కారం మిల్లు,హోట ల్స్ వ్యాపారం, ఇటుక బట్టీలు ఇలాంటి వ్యాపారాలకు రుణాలు తీసుకొని ఎటువంటి గ్యారెంటీ లేకుండా 50 వేల వరకు ముద్ర లోన్ ఇవ్వడం జరుగుతుందని దీనిని ఉప యో గించుకుంటే 5లక్షల వరకు గ్యారెంటీ లేకుండానే రుణాలు పొందొచ్చని అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గోసు వీరభద్రం,గంగుల నారా యణరావు యాదవ్,తోట సుబ్బారావు,గుమ్మా రామకృ ష్ణ,ఎనుముల రాముయాదవ్, శీలం నరసింహా రావు,ఎనుముల శివ,తోడేటి కోటయ్య,మార్తి సత్యం,కోమటి రాంబాబు మద్దెబోయిన నాగరాజు, ఎనుముల రాంబాబు,చల్లా వెంకటేశ్వరరావు, గోసు రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు కిట్లు పంపిణీ

**బూర్గంపహాడ్, నవంబర్ 05(విజయం న్యూస్):** బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫైలేరియా నివారణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండలం జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు దయేరియా వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక పెన్షన్లు అందిస్తున్నారని తెలిజేసారు. వ్యాధిగ్రస్తులకు కావలసిన మెడికల్ కిట్లను బూర్గంపాడు మండలం జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత చేతుల మీదుగా అందజేయడం జరిగింది.వ్యాది గ్రస్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించటం జరిగింది, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మీద ప్రత్యేక దృష్టి పెడుతుంది అని వివరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత,వైద్యాధికారి డా.స్పందన, ఎస్.యూ.ఓ జీతాలు కూడా శనివారం ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ,ఎం.పి.హెచ్.ఎస్ బీవీవి రమణమూర్తి, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బయట పనులకు పంచాయతీ ట్రాక్టర్

- పట్టించుకోని అధికారులు

**కూసుమంచి, నవంబర్ 5(విజయంన్యూస్):** పంచాయతీ ట్రాక్టర్ ను బయట పనులకు ఉపయోగించకూడదని గతంలో అనేకసార్లు ఉన్నతాధికారులు చెబుతున్న ప్పటికి పంచాయతీల్లో మార్పు రావడం లేదు.. అలాంటి విషయంలో పలు పంచాయతీల సర్పంచులకు, కార్యదర్శులకు ఉన్నతాధికారులు నోటీసులు ఇచ్చిన పరిస్థితి ఉంది. అయినప్పటికి కొంత మందికి మార్పు రావడం లేదు. కూసుమంచి మండలంలోని గంగబండతండ పంచాయతీ ట్రాక్టర్ ఇతర పనులకు



ఉపయోగిస్తున్నట్లు గతంలో అనేక సార్లు ఫిర్యాదులు వచ్చినప్పటికి అధికారులు పట్టించుకోకపోవడంతో అక్కడ పరిస్థితి మారలేదు. శనివారం పంచాయతీ ట్రాక్టర్ ఇతర పనులకు ఉపయోగించిన పరిస్థితి కనిపించింది. పంచాయతీ ట్రాక్టర్లో వరలు తీసుకెళ్తుండగా ఓ బాటసారి పోటో తీసి మీడియాకు పంపించారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా విద్యుత్ శాఖ వారు ట్రాన్సఫార్మర్ ఏర్పాటు చేసేందుకు ట్రాక్టర్లో వరలు తీసుకెళ్లారని, ఆ విసక్షం నాకు తెలియదని అన్నారు. మరో సారి ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.





## అధికారుల ఆదేశాలు భేఖాతర్...

◆ రవాణా పర్మిట్ లేకుండానే యథేచ్ఛగా గ్రావెల్ తరలింపు...

◆ ప్రశ్నించిన వారిని పర్మిషన్లు అన్నీ ఉన్నాయని దభాయింపు

**ఖమ్మం రూరల్, నవంబర్ 5(విజయంన్యూస్):** ఖమ్మం రూరల్ ఖమ్మం-సూర్యాపేట నేషనల్ హైవేకి ఎలాంటి పర్మిషన్లు లేకుండా యథేచ్ఛగా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. డీఆర్ఎన్ కంపెనీకి చెందిన లారీలు పదులు సంఖ్యలో వందల ట్రిప్పులు మట్టిని ఎలాంటి పర్మిట్లు లేకుండానే విచ్చల విడిగా గ్రావెల్ను తరలిస్తున్నాయి. మండలంలోని ఆరెకోడు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 393/పీలో సుమారు రెండు హెక్టార్ల ప్రభుత్వ భూమిలో మైనింగ్ అను మతులు తీసుకున్నారు. కాని అక్కడి నుంచి మట్టిని సూర్యాపేట రోడ్కు తరలించడానికి లారీలకు ఎలాంటి ఆన్లైన్ అనుమతులు తీసుకోకుండానే అక్రమంగా తరలిస్తున్నారు. కొత్తగా వేసిన ఆర్అండ్బీ రహదారి ఈ తోలకాల కారణంగా గుంతలమయం అయ్యింది. మరికొద్ది రోజులు ఇదేవిధంగా లారీలు తిరిగితే ఆ రహదారి ఎందుకూ పనికి రాకుండా పోతుందని చింతపల్లి గ్రామస్తులు వాపోతున్నారు. ఎంతోకాలం ఎదురు చూస్తే దహదారికి మంజూరు అయ్యిందని ఆరోడ్డును డీఆర్ఎన్ కంపెనీ పుణ్యాన శిథిలమవుతుందని ఆరోపిస్తున్నారు.

గతంలో పలు ప్రతికల్లో వచ్చిన వార్తలకు స్పందించిన అధికారులు ఇప్పటికే గుత్తేదారులుకు చెందిన సూపర్వైజర్కు పర్మిట్లు లేకుండా ఎలాంటి తోలకాలు జరపొద్దని అలా జరిగితే లారీలు సీజ్ చేస్తామని హెచ్చరించినా గుత్తుదారు అధికారుల ఆదేశాలను భేఖాతర్ చేస్తున్నారు. వీరికి ఎలాంటి అనుమతులు లేకపోవడం వలనే చింతపల్లి గ్రామస్తులకు రూ. 3 లక్షలు ముట్టజెప్పారని అన్ని అనుమతులు ఉంటే ఎందుకు డబ్బులు ఇస్తారనేది ఇక్కడి ప్రశ్నగా మిగిలిందని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు సీరియస్గా తీసుకుని ఈ అక్రమ తోలకాలకు అడ్డుకట్ట వేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## ధనుర్వాతం, కంఠసర్ప వ్యాధుల నుంచి పిల్లలను రక్షించాలి

◆ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి టీకాలు వేయాలి

◆ అధికారులకు సూచించిన కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మంప్రతినిధి, నవంబర్ 5(విజయంన్యూస్):** ధనుర్వాతం, కంఠసర్ప(డిక్లేరియా) వ్యాధుల నుండి పిల్లలను రక్షించుటకు ఈ నెల 7 నుండి 19 వరకు టి.డి. (టెటనస్ అండ్ డిఫ్తేరియా) టీకా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో టిడి వ్యాక్సినేషన్ కు సంబంధించి జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధనుర్వాతం రాకుండా గతంలో టెటనస్ టీకా ఇచ్చేవారమని కానీ డిక్లేరియాతో పిల్లలు బాధపడుచున్నారని గుర్తించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ 2017 నుండి టెటనస్ స్థానములో టి.డి. వ్యాక్సిన్ ను ఇస్తున్నారని అన్నారు. ఈ నెల 7 నుండి 19 వరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని ఆయన అన్నారు. జిల్లాలో 10 మరియు 16 సంవత్సరాల వయసున్న పిల్లలు 43219 మందిని గుర్తించినట్లు ఆయన అన్నారు. జిల్లాలో 1405 ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు ఉన్నట్లు, ఇందులో 5వ తరగతి, 10 వ తరగతి చదువుచున్న విద్యార్థులకు టీకా ఇవ్వనున్నామని ఆయన తెలిపారు. బడిబయట ఉన్న పిల్లలు 527 మందిని గుర్తించినట్లు, వీరికి టీకాలు ఇచ్చుటకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. జిల్లాలో ఉన్న 385 మంది ఏఎన్ఎం లతో టీకాలు ఇచ్చేందుకు కార్యాచరణ చేయనున్నట్లు ఆయన తెలిపారు. పల్లె, బస్తీ దవాఖానాలు,




ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు వారి వారి పరిధిలో వ్యాక్సినేషన్ పర్యవేక్షణ చేయాలన్నారు. 5, 10 వ తరగతి పిల్లలందరు వంద శాతం టిడి టీకా తీసుకునేలా అవగాహన కలిగించాలని, టీకా ఇచ్చేందుకు ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలని అన్నారు. లైన్ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ, ప్రత్యేక డ్రైవ్ ను విజయవంతంచేయాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా వైద్య ఆరోగ్యాధికారిణి డా.మాలతి, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాధికారి యాదయ్య, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణి డా. ప్రమీల, జిల్లా సంక్షేమ అధికారిణి సంధ్యారాణి, డిఆర్డీవో విద్యాచందన, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కృష్ణా నాయక్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి సత్యనారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టోపీ, గడ్డం ఉంటే నేరమా..?

◆ లౌకిక దేశంలో ముస్లింలు ఉండకూడదా

◆ ఇస్లాం సంస్కృతిని చిదిమేయకండి

◆ ముస్లిం సమాజానికి ముస్లింలే సిపాయిలు

◆ ఇస్లామిక్ సభలో మౌలానా అబ్దుల్ ఖవీ

**ఖమ్మం, నవంబర్, 5:** ప్రజాస్వామ్య, లౌకిక దేశమైన భారత్ లో ముస్లింల సంస్కృతి, సంప్రదాయాల పైన ఆంక్షలు విధించడం ఆందోళన కలిగిస్తోందని ఇస్లాం ప్రభోదకుడు హజ్రత్ మౌలానా అబ్దుల్ ఖవీ అన్నారు. టోపీ, గడ్డం కలిగి ఉన్న వారిని అనుమానపు చూపులు చూడటం.. దేశ ద్రోహుల ముద్ర వేయడం బాధగా ఉందన్నారు. లౌకిక దేశంలో కూడా టోపి, గడ్డం ఉండటం నేరమా? అని ఆయన ప్రశ్నించారు. ఖమ్మం నగర శివారు గొల్లగూడెంలోని తాలిముల్ ఇస్లాం మదర్సాలో ముఫ్తీ అబ్దుల్



రవూఫ్ ఖాన్ ఖాస్మీ ఆధ్వర్యంలో జరిగిన ఏడో వార్షికోత్సవ వేడుకలకు మౌలానా అబ్దుల్ ఖవీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మదర్సాలో ఖురాన్ కంఠస్థం పూర్తి చేసిన ఎనిమిది మంది విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఆయన సత్కరించారు.



ఈ సందర్భంగా మదర్సాలో జరిగిన బహిరంగ సభకు ముస్లింలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సభలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో అన్ని వైపుల నుంచి ముస్లిం సమాజం పైన దాడి జరుగుతోందని.. వీటి నుంచి కాపాడుకోవాల్సిన బాధ్యత ముస్లింలపైనే ఉందని అన్నారు. ముస్లిం సమాజం ఇస్లాం చూపిన మార్గాన్ని నిర్లక్ష్యం చేస్తూ.. ఇంగ్లీషు మీడియం చదువులకు మోజు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే నేటి తరం పిల్లలు నిత్యం కుటుంబ కలహాల్లో మునిగి మానవ సంబంధాలు, విలువలకు దూరంగా ఉంటున్నారని అన్నారు. వీటికి తల్లిదండ్రులే బాధ్యులని.. ఇంగ్లీష్ విద్య కోసం తమ పిల్లలను ఇస్లాం కు దూరం చేయడం వల్లే ఇలాంటి పరిణామాలు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇస్లాం బోధనలు.. ఖురాన్ చదవడం.. నేర్చుకోవడం వంటి విషయాలపై ఆసక్తి కలిగించాలని కోరారు. ముస్లిం సమాజానికి ముస్లింలే సిపాయిలుగా మారాలని అబ్దుల్ ఖవీ సూచించారు. ఈ సభలో ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ, సయిద్ అహ్మద్, ముఫ్తీ జలాలుద్దీన్లు పాల్గొని ప్రసంగించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ..

### 65 మందికి రూ.25.65 లక్షల విలువైన చెక్కులు పంపిణీ..

### నేటి వరకు 3808 చెక్కులకు గాను రూ.16.11 కోట్లు పంపిణీ..

**ఖమ్మంప్రతినిధి, నవంబర్ 5(విజయంన్యూస్):** ఖమ్మం నియోజవకర్గ పరిధిలో వివిధ చికిత్సలు అనంతరం మంజూరైన ముఖ్య మంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఆయా లబ్ధికరులకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్వయంగా అందజేశారు. శనివారం వీడీవోస్ కాలనీ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.వివిధ వ్యాధి, బాధలతో అనారోగ్యం పాలై అత్యవసర చికిత్స అనంతరం వారికి సహాయార్థం సీఎం సహాయ నిధి పథకం కింద మంజూరైన 65-మంది లబ్ధిదారులకు గాను రూ.25.65లక్షల విలువైన చెక్కుల ద్వారా ఆర్థిక సాయం మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. గడచిన ఎనిమిది ఏళ్లలో నేటి వరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 3808 చెక్కులకు గాను రూ.16.11 కోట్ల రూపాయలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించటం ద్వారా ప్రభుత్వం ఆయా కుటుంబాలకు భరోసాగా నిలుస్తున్నదన్నారు. ముందస్తు (ఎల్ఓసీ), చికిత్సల అనంతరం






(సీఎంఆర్ఎఫ్) చెక్కుల ప్రక్రియ నా క్యాంపు కార్యాలయంలో నిత్యం కొనసాగుతుందన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఏ ఒక్క పేద కుటుంబం చికిత్సల అనంతరం ఆర్థికంగా చితికిపోకుండా వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా స్వాంతన కలిగిస్తోందన్నారు. పేదలకు ఇప్పటికే కార్పొరేట్కి ధీటుగా ప్రభుత్వ వైద్యం అందిస్తున్నామని గర్వంగా చెప్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు పసుమర్తి రాం మోహన్, టీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, పైడిపల్లి సత్యనారాయణ, వీరు నాయక్, తదితర నాయకులు ఉన్నారు.

విజయం
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
జిల్లా అనుబంధం



## పనికి తగిన వేతనం ఇవ్వాలి- సిఐటియు

**కారేపల్లి అక్టోబర్4 (విజయం న్యూస్):** శ్రమకు తగిన వేతనం ఇవ్వాలని సింగరేణి మండల సిఐటియు ఆధ్వర్యంలో శనివారం కారేపల్లిలో ర్యాలీ నిర్వహించారు సింగరేణి మండల పరిధిలోని గ్రామపంచాయతీ ఒక్కరు ఆశా వర్కర్లు మధ్యాహ్న భోజన వర్కర్లు బిల్లింగ్ కార్మికులు సిఐటియు మండల నాయకులు కె నరేంద్ర జిల్లా నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు మాజీ ఎంపీటీసీ వజ్రామారావుల ఆధ్వర్యంలో సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో ర్యాలీ నిర్వహించి ర్యాలీ అనంతరం ప్రతి కార్మికుడికి శ్రమకు తగిన వేతనం ఇవ్వాలని ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని పని ఒత్తిడి తగ్గించాలని వర్కర్లపై రాజకీయ అధికారుల పెత్తనం తగ్గించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని మన డిమాండ్లతో ఎమ్మార్వో కె రవికుమార్ ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ లకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మార్వో ఎంపీడీవోలు మాట్లాడుతూ మీ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగు న్యాయం జరిగేటట్లు చూస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల సిఐటియు నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## సిసి రోడ్లను ప్రారంభించిన ఎంపీపీ మాలోత్ శకుంతల

**కారేపల్లి నవంబర్5 (విజయం న్యూస్):** తోడితలగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని పంతులు నాయక్ తండ గ్రామంలో శనివారం ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్, ఎంపిపి మాలొత్ శకుంతల చోరవతో సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో సర్పంచ్ బానోత్ కుమార్, ఎంపిటిసి పెద్దబోయిన ఉమాశంకర్ల ఆధ్వర్యంలో సీసీ రోడ్లను ప్రారంభించడం జరిగింది. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎమ్మెల్యే రాములు నాయక్ ఆధ్వర్యంలో అభివృద్ధిలో ఇంకా ముందుకు దూసుకపోతామని తెలుపుకుంటూ ఎమ్మెల్యే, ఎంపిపిలకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఢిల్లీ లక్ష్మి, వార్డు సభ్యులు భూక్యా మాంగిని, లకావత్ జ్యోతి, భూక్యా అనిత, కేలోత్ మంగీలాల్, బోడ లక్పతి తదితరులు పాల్గొన్నారు.

## పినపాక నియోజకవర్గంలో ముఖ్య కార్యకర్తల సమావేశం

◆ ఎల్హెచ్పిఎస్ నియోజకవర్గం ఇంచార్జ్, మండల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులను ఎన్నుకోవడం

**బూర్గంపహాడ్, నవంబర్ 05(విజయం న్యూస్):** ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గం లంబాడి హక్కుల పోరాట సమితి ఇన్చార్జిగా ధరావత్ శంకరు నాయక్ ను, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులుగా భూక్య ప్రసాద్ నాయక్ ను, ఎల్ హెచ్ పి ఎస్



గ్రామ అధ్యక్షులుగా గుగ్లోత్ రమేష్ నాయక్ ను, ఎల్ హెచ్ పి ఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా ధరావత్ రాంబాబును, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య మంగీలాల్ నాయక్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు బానోత్ రమేష్ నాయక్ ఆదేశాల మేరకు నియమాల పత్రాన్ని వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ హెచ్ పి ఎస్ పోరాటం వల్లనే తండాల పంచాయతీలుగా, 10% గిరిజన రిజర్వేషన్ సాధించుకున్నామని, అదేవిధంగా గోరుబోలి భాషను భారత రాజ్యాంగంలో 8వ షెడ్యూల్ చేర్చాలని,21 రాష్ట్రాల్లో మాట్లాడే భాషకు లిపి ఇవ్వాలని, 18 కోట్ల మంది మాట్లాడే గోరో బోలి భాషను అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు అసెంబ్లీ తీర్మానం చేసి పార్లమెంటుకు పంపాలని ఎల్ హెచ్ పి ఎస్ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

### దాసరి కులం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

## మంగళ కైసేక ద్వాదశి వేడుక

**తి.తి.దే.సహకారంతో ఘనంగా పూజాకార్యక్రమాలు**

**కల్లూరు నవంబర్ 05 (విజయం న్యూస్):** తిరుమల తిరుపతి దేవస్థాన హిందూ ధర్మ ప్రచార పరిషత్తు వారి ఆధ్వర్యంలో దాసుల కమ్యూనిటీ సంక్షేమ సంఘం,కల్లూరు మండ లం,ఖమ్మం జిల్లా వారి ఆధ్వర్యంలో మంగళ కైసేక ద్వాదశి మహోత్సవ



వేడుక జరిపించ డం జరిగినది.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి డాక్టర్ సంబూరి కనకదుర్గ,దాస రి, సంక్షేమ కమిటీ సంఘ రాష్ట్రఅధ్యక్షురాలు జిల్లా అధ్యక్షులు నమ్మికంటి నాగ భూషణం, కోటూరి వెంకటేశ్వర్లు,దాసరినగర్ గ్రామ దా సుసంఘ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి,మహిళలు, పెద్దలు, పిల్లలు అందరూ పాల్గొని మహోత్సవం వేడుకుని విజయవంతం చేయడం జరిగింది.జై దాసరి,జై జైదాసరి.






# నువ్వా..నేనా..?

- అభ్యర్థుల భవితవ్యం తేలేది నేడే
- నేడు ఖమ్మం వర్తక సంఘం ఎన్నికలు
- అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవికి త్రిముఖపోటీ
- దిగుమతి శాఖలో అదే పరిస్థితి
- మొత్తం 51 మంది అభ్యర్థులు
- ఉదయం 8గంటల నుంచి 2గంటల వరకు పోలింగ్
- భారీగా ఏర్పాట్లు చేసిన పోలింగ్ సిబ్బంది

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** రానే వచ్చింది.. వర్తక సంఘం ఎన్నికల సమయం రానే వచ్చింది.. ప్రతి మూడేళ్లకోకసారి జరిగే ఈ ఎన్నికకు పోలింగ్ సమయం అసన్నమైంది.. మొత్తం 1214 మంది సభ్యులు ఉన్న ఈ సంఘంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, ఇతర పదవులకు, అనుబంధ సంఘాల పదవులకు ఎన్నిక జరగనుంది.. మొత్తం 51 మంది అభ్యర్థులు బరిలో నిలిచిన ఈ ఎన్నిక అధ్యక్ష్, ప్రధాన కార్యదర్శి పదవులకు త్రిముఖ పోటీ నెలకొంది. సాధాహరణ



ఎన్నికల కంటే దీటుగా జరిగే ఈ ఎన్నికలకు ఈనెల 6న పోలింగ్ జరగనుంది. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు పోలింగ్ సమయం నిర్వహించగా, ఆ తరువాత లెక్కింపు జరగనుంది. అందుకు గాను సంఘం అధికారులు భారీగా ఏర్పాట్లు చేశారు. పులకొండం శ్రీరాములు ఎన్నికల అధికారిగా నియమించగా, మొత్తం 35 మంది సిబ్బంది ఈ పోలింగ్ కు పనిచేయనున్నారు. మూడు కేంద్రాలుగా విభజన చేసి పోలింగ్ నిర్వహించనున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు. సభ్యులు ఐడీ కార్డుతో పోలింగ్ కు రావాల్సి ఉండగా, ఐడీ కార్డు చూపించిన వారికి మాత్రమే కేంద్రంలోకి వెళ్లే అవకాశం ఇవ్వనున్నారు. పోలింగ్ కు ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనం సిద్ధమైంది. ఇప్పటికే పోలింగ్ కు కావాల్సిన ఏర్పాట్లు చేశారు.

తెలంగాణలో ఎంతో గుర్తింపులో ఉన్న ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఈనెల 6న ఆదివారం పోలింగ్ జరగనుంది. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటలకు పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికలకు పులకొండ శ్రీరాములు ఎన్నికల అధికారిగా విధులు నిర్వహించనున్నారు. మొత్తం 1214 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మొత్తం 51 మంది బరిలో నిలవగా కొన్ని అనుబంధ శాఖలకు



ఏకగ్రీవమైయ్యాయి. ప్రస్తుతం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షుడు, సహాయ కార్యదర్శి, కోశాధికారి, కార్యవర్గ సభ్యులకు ఎన్నికలు జరగనున్నాయి. అలాగే అనుబంధ సంఘాలు దిగుమతి శాఖ అధ్యక్ష, కార్యదర్శి పదవికి పోటీ జరగనుంది. మిర్చిశాఖ కార్యదర్శి పదవికి, కార్యవర్గ సభ్యులకు ఎన్నికలు జరగనున్నాయి.

**అభ్యర్థులు వీరే**

ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో ఆయా పదవులకు ఇద్దర నుంచి ముగ్గురు అభ్యర్థులు బరిలో నిలిచారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష పదవికి కొదమూరి మధుసూదన్ రావు, కొప్పుల కోటేశ్వరరావు(కోటి), చిన్ని క్రిష్ణారావు బరిలో నిలిచారు. ప్రస్తుతం అధ్యక్షుడిగా చిన్నిక్రిష్ణారావు కొనసాగుతున్నారు. అలాగే ప్రధాన కార్యదర్శి పదవికి కూడా ముగ్గురు పోటీ చేశారు. అందులో ప్రస్తుతం ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న గొడవర్తి శ్రీనివాస్ రావు, బాదే రమేష్(రవి), మెంతుల శ్రీశైలం(ఎంఎస్) బరిలో నిలిచారు. ఉపాధ్యక్షుడి పదవి కోసం పత్తిపాక రమేష్, సోనూ నర్సింహారావు, చాంబర్ సహాక కార్యదర్శి పదవి కోసం కురివెళ్ల లక్ష్మి కాంతారావు, కోశాధికారి పదవి కోసం తల్లాడ రమేష్, తూములూరి లక్ష్మీనర్సింహారావు బరిలో నిలిచారు. ఇక కార్యవర్గ సభ్యుల పదవి కోసం కట్టా రవికుమార్, కందిబండ నర్సింహారావు, కైలాసపు వేణుగోపాలరావు, కొత్తమాసు హిమసుందర్ రావు, నల్లమోతు లక్ష్మయ్య, నేరెళ్ల శేషగిరిరావు, పాయల నాగేశ్వరరావు, పొట్ల రామనాదం, వల్లబినేని చందర్ రావు, విజయ్ కుమార్ జవహార్, విడాల శ్రీనివాస్ రావు బరిలో నిలిచారు. ఇక దిగుమతి శాఖ అధ్యక్ష పదవికి దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, వద్దే వెంకటేశ్వర్లు, కారదర్శి పదవి కోసం బజ్జూరి రమణారెడ్డి, ముత్యం ఉప్పలరావు, యర్లా అప్పారావు, కార్యవర్గ సభ్యులుగా గుడిపూడి నర్సింహారావు, చల్లా ఉపేందర్, జింగిలి రమణ, పోకల ఉమామహేశ్వరరావు, బండి సతీష్, బానోతు బావుసింగ్, బానోతు వీరన్న, మల్లెల అప్పారావు, మాడిశెట్టి మదన్ మోహాన్, మేడెబోయిన లింగయ్య, రావుల శ్రీనివాస్ రావు, వనపర్తి రమేష్, వల్లపు శంకట్, సాదే శంకట్, సారిక పాపారావు, సిరికొండ వెంకటేశ్వర్లు, సోమారపు సుధీర్ కుమార్ బరిలో నిలిచారు. ఇక మిర్చిశాఖ కార్యదర్శి పదవికి చింతల రామలింగేశ్వరరావు, బండారు వీరబాబు, యడ్లపల్లి సతీష్ కుమార్, కార్యదర్శి సభ్యులు పదవి కోసం బాదే వినోద్ కుమార్, రాంపూడి నాగేశ్వరరావు, సోమీశెట్టి లక్ష్మీనారాయణ బరిలో నిలిచారు.

**త్రిముఖ పోటీ తప్పదా..?**

ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో అధ్యక్ష్, ప్రధాన కార్యదర్శి పదవులకు ముగ్గురు చొప్పున బరిలో నిలవగా, పోలింగ్ మాత్రం కచ్చితంగా త్రిముఖ పోటీ జరిగే అవకాశం ఉందని ఛాంబర్ ఆఫ్ కామర్స్ వర్గాల నుంచి బలంగా వాయిస్ వినిపిస్తోంది.. ముగ్గురు అభ్యర్థుల మధ్య హెూరాహెూరీగా పోటీ ఉండే అవకాశం ఉందని అంటున్నారు. ప్రధాన కార్యదర్శి విషయంలో కూడా అదే జరిగే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు. ఇప్పటికే అభ్యర్థులు భారీగా ప్రచారం చేసుకోగా, ఓటర్లను కాకా పట్టే పనిలో నిమగ్నమైయ్యారు. చివరి రోజు వరకు ప్రచారం చేస్తూనే ఉన్నారు. అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ప్రసన్నం చేసుకుంటున్నారు.

**సభ్యులకు తాయిలాలు ఇచ్చారా..?**

ఈనెల 6న ఛాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీ ఏర్పాటు కోసం ఎన్నికలు జరుగుతుండగా అందుకు సంబంధించిన సభ్యులను కాకా పట్టేందుకు బరిలో నిలిచిన అభ్యర్థులు కాకా పట్టేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. గత వారం రోజులుగా ఇంటింట తిరిగి ప్రచారం చేసిన అభ్యర్థులు మూడు రోజుల నుంచి విచిత్రమైన ప్రచారానికి తెరలేపినట్లు తెలుస్తోంది. జనరల్ ఎన్నికలే తరహాలో ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. అభ్యర్థులు భక్తరామదాసు కళాక్షేత్రంలో, ఇతర పంక్షన్ హాల్ లో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు భోజన వసతి కల్పించారు. మందు, విందు అన్నట్లుగా అద్భుతమైన ట్రీట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. మొత్తానికి ఈనెల 6న ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్న2 వరకు జరిగే పోలింగ్ ఏలా జరుగుతుందని పలువురు భయపడుతున్నారు. చూద్దాం పోలింగ్ లో సభ్యులు ఎవర్ని గెలిపిస్తారో..? జస్ట్ వేయిటెన్సీ..?



# బూర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు

- ప్రభుత్వ ఆసుపత్రిలో అదనంగా నలుగురు డాక్టర్ల నియామకం
- అదనంగా డాక్టర్ల నియామకంకు కృషి చేసిన రేగాకి మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన జడ్పీటీసీ శ్రీలత

**బూర్గంపహాడ్, నవంబర్ 05(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అదనంగా నలుగురు డాక్టర్లను ప్రభుత్వంతో మాట్లాడి కేటాయించినందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు కి మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన బూర్గంపాడు మండలం జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, మార్కెట్ కమిటీ చైర్మన్ పోడియం ముత్యాలమ్మ,బిఆర్ఎస్ పార్టీ నేతలు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్య ఆరోగ్య విద్యారంగానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం వైద్య ఆరోగ్య విద్య రంగానికి కోట్లాది రూపాయల నిధులను కేటాయించి ప్రజల ఆరోగ్య సంరక్షణకు పెద్దపీట వేస్తున్నదని తెలిపారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సహకారంతో ప్రజలకు ప్రభుత్వ వైద్యం తీసుకురావడంతో పాటు రాబోయే రోజుల్లో మరిన్ని ఆస్పత్రులు నిర్మాణం జరుపుకునేలా కృషి చేస్తున్నారన్నారు.కరోనా విపత్కర సమయంలో వైద్యులు పారామెడికల్ సిబ్బంది అందించిన సేవలు మరువలేనివి అన్నారు, బూర్గంపాడు మండల ప్రజలకు అవసరమయ్యే వైద్య సేవలు మండల ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉండే విధంగా 24 గంటలు వైద్య సేవలు, అదేవిధంగా జనరల్ ఫిర్దో తెరిపి, షుగర్ డాక్టర్, దంత వైద్యుడు, ప్రస్తుతం అందుబాటులో ఉన్నారని వీరు తో పాటు అదనంగా నలుగురు డాక్టర్లను కేటాయించడం జరిగిందని అన్నారు.30 పడకల ప్రభుత్వాసుపత్రిలో వివిధ అనారోగ్య సమస్యలతో వచ్చే వారికి భోజన సదుపాయం కూడా ఉన్నట్లు తెలిపారు వారితో పాటు వారి బంధువులకు కూడా అందజేస్తున్నామన్నారు, మండల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్యరంగంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లమాతగా మార్పులకు శ్రీకారం చుట్టి పేర్కొన్నారు, దేశంలోనే అద్భుతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని సీఎం కేసీఆర్ లక్ష్యమని అన్నారు.వైద్య రంగానికి సీఎం కేసీఆర్ అధిక నిధులు కేటాయిస్తూ ప్రాథమిక కల్పిస్తున్నారని గుర్తు చేశారు.నిరుపేదలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ఆస్పత్రి కార్పొరేట్ ఆస్పత్రులుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్ , మండలం ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రహ్మణ్యం, యూత్ అధ్యక్షులు గోనెల నాని, బూర్గంపాడు టౌన్ అధ్యక్షులు సోహెల్ పాషా,మండల మైనారిటీ అధ్యక్షులు సాదిక్ పాషా,మాజీ జెడ్పిటిసి భూపల్లె నరసింహారావు, సొసైటీ డైరెక్టర్ బొల్లు రవి, వార్డ్ మెంబర్ సౌకత్ అలీ ,తోకలు సతీష్ యువజన నాయకులుకన్నపల్లి సతీష్,చకామురి సతీష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల్లో, రిజర్వాయర్లలో ఉచిత చేపపిల్లలను విడుదల చేయండి

- మత్స్యశాఖాధికారులకు సూచించిన కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మంప్రతినిధి, నవంబర్ 5(విజయంన్యూస్):** సమీకృత చేపల అభివృద్ధి పథకం క్రింద జిల్లాలో చెరువులు, రిజర్వాయర్లలో ఉచిత చేపల విడుదల పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో అధికారులతో పథక అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 1129 చెరువులు, 4 రిజర్వాయర్లలో 362.17 లక్షల చేప పిల్లల విడుదల చేయాల్సి ఉందన్నారు. ఇప్పటివరకు 475 చెరువుల్లో 12551526 చేపపిల్లల విడుదల జరుగునట్లు ఆయన అన్నారు. ప్రతిరోజూ ఏ ఏ చెరువుల్లో ఎన్ని చేప పిల్లల విడుదల చేసేది ఒక రోజు ముందుగా నివేదిక ఇవ్వాలన్నారు. మండల అభివృద్ధి అధికారుల సమక్షంలో సొసైటీ బాధ్యులచే చేప పిల్లల సైజు, పరిమాణం ఆర్డర్ ప్రకారం ఉన్నది లేనిది తనిఖీ చేయాలని, తనిఖీ ప్రక్రియ అంతా వీడియోగ్రఫీ చేయించాలని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు విడుదల చేసిన చేపపిల్లలు ఆయా చెరువుల్లో ఆర్డర్ మేరకు సైజు, సంఖ్య సరిగా ఉన్నవి లేనివి నివేదిక ఇవ్వాలన్నారు. చేప పిల్లల స్టాకింగ్ సమయంలో పంచాయితీ కార్యదర్శులు ఉండాలని, స్టాకింగ్ పై నివేదిక సమర్పించాలని ఆయన తెలిపారు. సొసైటీల్లో ఎంత మంది సభ్యులు ఉన్నది, అందులో ఎంతమంది చేపలు పెట్టేవారు ఉన్నది నివేదిక ఇవ్వాలన్నారు. సొసైటీల జనరల్ బాడీ మీటింగులకు ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఎంపిడివోలు హాజరుకావాలన్నారు. చేపలు పట్టడం సొసైటీ సభ్యులు మాత్రమే చేయాలని, మధ్య దళారులకు అప్పగించిన వారిపై తగుచర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ చేపల పట్టకం జరిగింది, ఎక్కడ జరగలేదు నివేదిక సమర్పించాలన్నారు. ప్రతి సొసైటీ డిపాజిట్లకు సొసైటీ ఖాతా ఉండాలని, ప్రతి లావాదేవీ ఖాతాల ద్వారానే చేపట్టాలని ఆయన అన్నారు. ప్రతి పైసాకు జవాబుదారీతనం ఉండాలన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ చేపల స్టాకింగ్ సమయంలో చేపల సైజ్, సంఖ్య, విడుదల చేస్తున్న వీడియోలను పరిశీలించి, సూచనలు చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జెడ్పి సిఇఓ వి.వి. అప్పారావు, డిపివో హరిప్రసాద్, జిల్లా మత్స్య అధికారి డి. ఆంజనేయ స్వామి, మత్స్య అభివృద్ధి అధికారి బి. బుజ్జిబాబు, మత్స్య క్షేత్ర అధికారిణి



జి. చాముండేశ్వరి, మత్స్య సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి**

కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో అధికారులతో పెండింగ్ కోర్టు కేసులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోర్టు కేసుల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వివిధ శాఖలకు సంబంధించి 62 టైం బాండ్ కేసులు, 79 డైరెక్షన్స్, 11 ధిక్కార, 323 రిట్ పిటిషన్స్ ఉన్నట్లు ఆయన తెలిపారు. సరైన 2కౌంటర్లు ఫైల్ చేయాలన్నారు. ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. టైం బాండ్ కేసులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ధరణిలో దరఖాస్తుదారులు వారి వారి సమస్యలు ఏ ఏ మాడ్యూల్స్ లో దరఖాస్తు చేసుకోవాలో అవగాహన కల్పించాలన్నారు. కేసుల పరిష్కారం పై వారం వారం సమీక్ష చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, డిఆర్వో శిరీష, ఆర్డీవోలు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, జెడ్పి సిఇఓ అప్పారావు, డిపివో హరిప్రసాద్, డిఇఓ యాదయ్య, డిఆర్డీవో విద్యాచందన, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ రాము,జిల్లా వైద్య, ఆరోగ్యాధికారిణి డా. మాలతి, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, జిల్లా మత్స్య అధికారి ఆంజనేయ స్వామి, ఆర్ అండ్ బి ఇఇ శ్యామ్ ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 10వ రోజు కొనసాగిన అనునిత్యం ప్రజలకు కొరకు కార్యక్రమం

- బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత

**బూర్గంపహాడ్,నవంబర్ 05(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో 10వ రోజు అనునిత్యం ప్రజలకు కొరకు కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని మసీదు రోడ్డు గణేష్ కాలనీ ఏరియాలలో బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత విస్తృతంగా పర్యటించారు ఉదయం 6 గంటల నుంచి కాలనీలలో పర్యటించి సమస్యలను ప్రజల ద్వారా గుర్తించారు. త్రాగునీరు డ్రైనేజీ రహదారులు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు ప్రజలు జెడ్పిటిసి దృష్టికి తీసుకువెళ్లారు సమస్యల పరిష్కారం దిశగా సంబంధిత అధికారులతో జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడారు సమస్యలను త్వరగారితిన పూర్తి చేయాలని ఆమె కోరారు.

పినపాక నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు.నియోజవర్గంలో మిగిలిపోయినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను రేగా కాంతారావు కృషితో కోట్లాది రూపాయల నిధులు మంజూరు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నారన్నారు.వారి సహకారంతో అనేక గ్రామాలకు సిసి రోడ్లు బీటి రోడ్ల నిర్మాణం, కల్వర్టులు బ్రిడ్జిలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సహకారంతో పరిష్కరి స్తామని అన్నారు.ప్రజా సమస్యలు పరిష్కారం లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్ని మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించి భవిష్యత్తు కాలంలో ఎలాంటి సమస్యలు లేకుండా సత్వర చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని మిషన్ భగీరథ ద్వారా తాగునీరు ప్రభుత్వం అందిస్తుంది అన్నారు రైతుబంధు రైతు బీమా లాంటి పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు.భారతదేశంలో మరే రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్



బిక్కసాని శ్రీనివాసరావు,బి.ఆర్.ఎస్ పార్టీ సారపాక టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీనివాసరావు,పినపాక నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణచందర్ , సారపాక టౌన్ యూత్ ప్రెసిడెంట్ లక్ష్మి చైతన్య రెడ్డి, ఉపాధ్యక్షులు ఆంజనేయులు,ఐటీసీ సినియర్ యూనియన్ నాయకులు దారుగా, బిఆర్ఎస్ సినియర్ నాయకులు మెహన్ రావు, ఐటీసీ టిఆర్ఎస్ కేవి అధ్యక్షులు సానికోమ్ము శంకర్ రెడ్డి,సారపాక టౌన్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలి శ్రీహరి, ప్రధాన కార్యదర్శి తిరుపతి ఏసోబు, ప్రధాన కార్యదర్శి భూక్య చిరంజీవి, బిఆర్స్ పార్టీ నాయకులు,మాజీ ఎంపీటీసీ బిక్షపతి మండల మహిళా అధ్యక్షురాలు లలిత,కరి నాగ, బెజ్జంకి కనకాచారి, పవన్ ఐటిఐ పూర్ణ సార్,సారపాక టౌన్ బిసి కార్యదర్శి వల్లెపు బొబ్బిలి,కాకాని రాంబాబు, అరుణ్ ప్రసాద్,నక్క రమాదేవి, ఐటీసీ యూనియన్ నాయకులు వీరంరెడ్డి రామిరెడ్డి,పోటు నరసింహారావు,సతీష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పంగి సురేష్, నాగ్ రవి,నాగ్ సురేష్, అశోక్, రెడ్డి పోగు రవి, రమేష్ ,భూక్య కృష్ణ, ముడ్ మని,ములకలపల్లి ప్రసాద్, రాయల నరేంద్ర, జినుగు దాసు,గొర్ల రాజు, నాగ్.రవి, ఫోటోగ్రాఫర్ సురేష్, సోను,చెలికాని శివరామకృష్ణ, చింతా పృద్వి, ప్రేమ్,రాజేష్, వెంకటేశ్వర్లు, వర ప్రసాద్, రంజిత్,మహేష్, నారాయణ, అజయ్, వేణు, రాజేష్,జానీ, మహేష్, బలరాం, ఆకాష్, రమేష్, పడాల రవికాంత్, బండ ప్రదీప్,సందీప్ పలువురు అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టి.యూ.డబ్ల్యూజే (టి.జే.ఎఫ్) సభ్యత్వం తీసుకోండి.. భరోసాగా ఉండండి

- అల్లం నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు భరోసా
- జర్నలిస్టుల పక్షపాతి ఆకుతోట ఆదినారాయణ

**కూసుమంచి,నవంబర్ 5(విజయం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలోనే జర్నలిస్టులకు భరోసా ఉందని టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ అన్నారు . జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఏర్పడిన టి.యూ.డబ్ల్యూజే (టి.జే.ఎఫ్) ఎప్పటికీ జర్నలిస్టుల పక్షపాతేనని అన్నారు. శనివారం కూసుమంచి లోని ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన పాలేరు డివిజన్ స్థాయి సభ్యత్వ నమోదు, కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా అల్లం నారాయణ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేస్తున్నారని చెప్పారు. కరోనా విపత్తు సమయంలో వేల మంది బాధిత జర్నలిస్టులకు రూ. 20 వేల ఆర్థిక సహాయం అందించిన ఘనత తమ సంఘానికే దక్కిందన్నారు. జర్నలిస్టులకు ఎప్పుడు ఏ విధమైన సమస్య ఎదురైనా పరిష్కారం దిశగా పోరాడే పటిమ గల నాయకత్వం జిల్లా కమిటీ లో ఉందన్నారు. కొత్త అక్రిడేషన్ కార్డుల జారీలో జరిగిన జాప్యం పై పోరాడుతున్నామని, చిన్న పత్రికలకు అక్రిడేషన్ కార్డుల కోసం ఐ అండ్ పీఆర్ ఆఫీస్ ముందు ధర్నా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తమ సంఘం పేరు చెబితేనే కొన్ని



సంఘాల నాయకులు భయపడుతూ ఉలిక్కిపడుతున్నారని, జర్నలిస్టు సంఘాల పేరుతో వసూళ్లు చేయడం, విహారయాత్రలు చేయడం పరిపాటిగా మారిం దన్నారు. సంఘాల పేరుతో చందాలు వసూలు చేసి పబ్బం కడుపుకోవడం కొందరికి ఆనవాయితీగా మారిందని విమర్శించారు. అటువంటి వ్యక్తుల వల్ల జర్నలిస్టు సమాజానికి కలంకం వాటిల్లుతుందన్నారు. ఈ సందర్భంగా పలు సంఘాలకు చెందిన కొందరు నాయకులు సభ్యత్వం తీసుకున్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్‌లు పెద్ద సంఖ్యలో హాజరవడం హర్షించదగ్గ విషయమని, సంఘం పటిష్టతకు ఇదే నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా పలు వురు జర్నలిస్టులకు సభ్యత్వం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు విజేత, ప్రశాంత్ రెడ్డి, చిత్రా రవి,శెట్టి రజినికాంత్, రంజిత్, ఏఉపేందర్, సంతోష్,కర్ణ, సుందర్, పసలాది సత్యనారాయణ, హనుమంత్ రెడ్డి, నరసింహారావు,వేణు,రాము,టి హనుమంతరావు, లక్ష్మణ్, సకినవీటి అరుణ్ కుమార్, అచ్యుత రామారావు,శ్రీనివాస్ రెడ్డి,మామిడి ప్రవీణ్,యం మోహన్,సునీల్ లతో పాటుగా పలు మండలాల విలేఖర్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.




## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు
# వ్యతిరేకంగా పిలుపునిచ్చిన ఎండి గౌస్...

- అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ఉద్యమిద్దాం.
- సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మణుగూరు సబ్ డివిజన్ నాయకులు యండి గౌస్ పిలుపు

**మణుగూరు రూరల్ నవంబర్ 5(విజయం న్యూస్):** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భూమి, భుక్తి,విముక్తి కోసం పోరాడి అసువులు బాసిన అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ మణుగూరు సబ్ డివిజన్ నాయకులు యం డి గౌస్ పిలుపునిచ్చారు. నవంబర్ 1 నుండి 7 వరకు అమరవీరుల స్మారకోత్సవాలు జరపాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం మణుగూరులో అమరవీరుల స్మారకోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం పాపిష్టి పాలన కొనసాగిస్తున్నదని దీనిలో భాగంగానే కార్మిక,కర్షక,గిరిజన, దళిత వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని ఆరోపించారు. వీటికి వ్యతిరేకంగా మాట్లాడిన మేధావులపై,కమ్యూనిస్టులపై నిర్బంధ కాండను ప్రయోగిస్తోందని విమర్శించారు. మరోపక్క రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు,గిరిజన బంధు అంటూనే వారిపై దాడులకు పాల్పడుతోందని ఆగ్రహించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసగిస్తూ తమ పాలనను కొనసాగిస్తున్నాయని వీరి వైఖరికి వ్యతిరేకంగా వేలాదిమంది అమరవీరుల త్యాగాలతో తడిసిన ఈ నేల మనకు అనేక అనుభవాలు, గుణపాఠాలు నేర్పిందని వారిని స్మరించుకుంటూ వారి త్యాగాల స్ఫూర్తితో ఉద్యమించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవి, ధనలక్ష్మి, స్వరూప, ఉమా, నాగలక్ష్మి, శ్రీలత, సాయమ్మ, శారద, లక్ష్మి,లీల తదితరులు పాల్గొన్నారు.

# జజ్జులరావుపేట వెంచర్‌పై అధికారుల నజర్

- విజయం కథనానికి స్పందించిన ఉన్నతాధికారులు
- వెంచర్లలో పనులను నిలిపిన అధికారులు
- అనుమతులు వచ్చే వరకు పనులు చేయొద్దని ఆదేశం

**(కూసుమంచి-విజయంన్యూస్):** కూసుమంచి మండలంలోని అనుమతులు లేకుండా నిర్మాణం చేస్తున్న వెంచర్లపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకునే పనిలో పడ్డారు. కూసుమంచి మండలంలోని జుజ్జులరావుపేట గ్రామ పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారి పక్కనే ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్ నిర్మాణ పనులు జరుగుతుండగా 'విజయం' తెలుగు దినపత్రిక, 'విజయం టీవీ'లో గత మూడు రోజులుగా వరస కథనాలుప్రచురితమైయ్యాయి.. ఈ క్రమంలో స్పందించిన జిల్లా ఉన్నతాధికారులు, మండల అధికారులు అనుమతులు లేని వెంచర్లపై చర్యలు తీసుకునే పనిలో పడ్డారు. కూసుమంచి తహస్లీదార్ మీనన్, కూసుమంచి ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, ఎంపీవో రాంచంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి సహజ, సర్వేయర్ రవి తదితరులు జుజ్జులరావుపేట గ్రామంలో పర్యటించిన వెంచర్ నిర్మాణం జరుగుతున్న స్థలాన్ని పరిశీలించారు. అక్కడ అనుమతులకు సంబంధించిన వివరాలను అక్కడ పనులు చేస్తున్నవారిని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకపోవడంతో అక్కడ జరుగుతున్న పనులను తక్షణమే నిలిపివేశారు. పూర్తి స్థాయి అనుమతులు లేకుండా ఇక్కడ పనులు చేయొద్దని, పనులు చేస్తే వాహానాలను సీజ్ చేస్తామని కూసుమంచి తహసీల్దార్ మీనన్



హెచ్చరించారు. అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా పనులు చేయడమేంటని ప్రశ్నించారు. మరోసారి ఇలాంటి తప్పు చేస్తే ఊరుకునేది లేదన్నారు. ముందుగా కన్వర్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం అక్కడ పనిచేసే వాహానాలను బటయకు తరలించారు. నిత్యం ఇక్కడ పర్యవేక్షణ చేయాలని, పనులు జరుగుతే మాకు చెప్పాలని ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శికి సూచించారు.